క్లుప్తంగా

పశువైద్యశాల ఆకస్మిక తనిఖీ


రికార్డులు పరిశీలిస్తున్న డీడీ డా. వెంకటేష్

శెట్టూరు: మండల కేంద్రంలోని పశువైద్యశాలను ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ వెంకటేష్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సిబ్బంది హాజరు, స్టాక్, పంపిణీ రికార్డులను పరిశీలించారు పశువుల బీమా (వైఎస్సార్ పశునష్టపరిహారం) వివరాల తనిఖీ చేశారు. పశువుల టీకా, ఇతర వైద్య వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనిమల్ హస్బెండరీలు సచివాలయాల్లో అందిస్తున్న సేవలు, పాడి రైతులకు పశుపోషణపై కల్పిస్తున్న అవగాహన కార్యక్రమాలపై ఆరా తీశారు. అసిస్టెంట్ డైరెక్టర్ నాగేశ్వర రెడ్డి, పశు వైద్యాధికారులు ప్రసాద్, సుమంత్, సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయ నిర్మాణం పూర్తి చేయండి


మాట్లాడుతున్న డీఈ రాజన్న

శెట్టూరు: గ్రామ సచివాలయాల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని పీఆర్ డీఈ రాజన్న సూచించారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలోని మీటింగ్ హాల్‌లో కాంట్రాక్టర్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఇప్పటికే చాలావరకూ పనులు జరిగాయని, మిగిలిన పనులు పూర్తి చేయాలన్నారు. సచివాలయాలు, ఆర్బీకేలు, హెల్త్ సెంటర్ల నిర్మాణాలకు పెరిగిన రేట్లతో బిల్లులు చెల్లిస్తామన్నారు. ఇప్పటివరకూ జరిగిన పనులకు ప్రభుత్వం బిల్లులు చెల్లించిందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మైథిలి, మండల ఇంజినీర్ కాంచన, ఈఓఆర్డీ రఘురామరావ్, కాంట్రాక్టర్లు హరినాథరెడ్డి, శ్యామ్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కొలువుతీరిన లాలూస్వామి పీర్లు


అలంకరణలో లాలూస్వామిపీర్లు

వజ్రకరూరు: మొహర్రం సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని లాలూస్వామి ఆలయంలో పీర్లు కొలువుతీరాయి. స్థానికులతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు స్వామిని దర్శించుకున్నారు. నిర్వాహకులు మాబూసాబ్, రహంతుల్లా, షబ్బీర్, నాగరాజు మాట్లాడుతూ ఈనెల 29న ఉదయం స్వామి ఊరేగింపు, అదేరోజు సాయంత్రం జలధి కార్యక్రమం చేపడతామన్నారు.

గురుకుల పాఠశాలకు స్థల పరిశీలన


స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

కుందుర్పి: మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాల నిర్మాణానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.25 కోట్లు కేటాయించడంతో గురువారం జిల్లా స్థాయి అధికారులు స్థల పరిశీలన చేపట్టారు. బీసీ సంక్షేమ డైరెక్టర్ కుష్బుకొఠారి, ఆర్డీఓ నిశాంత్‌రెడ్డి, ఆ శాఖ జిల్లా కోర్డినేటర్ సంగీతకుమారి, తహసీల్దార్ విజయకుమారి తదితరులు కుందుర్పిలో పలుచోట్ల స్థల పరిశీలన చేశారు. క్రిష్టమ్మ గుట్ట, కుందుర్పి కొంట తదితర ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ భూములను వారు పరిశీలించారు. కార్యక్రమంలో డీటీ తిప్పేస్వామి, వీఆర్‌ఓ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నిర్వాకం.. ప్రజలకు శాపం


లీకేజీ అయిన కొళాయిలు

కళ్యాణదుర్గం: గత టీడీపీ ప్రభుత్వం చేసిన నిర్వాకం ప్రస్తుతం ప్రజలకు శాపంగా మారింది. కళ్యాణదుర్గం మున్సిపాలిటీకి తాగునీరు అందించే పైపులైన్లు ముందుచూపు లేకుండా రోడ్డు మధ్యలో వేశారు. అప్పటి నుంచి బళ్లారి మిట్ట పై రోడ్డు మధ్యలోనే ఉండిపోయాయి. దీంతో తరచూ లీకేజీలు ఏర్పడటం నీరు వృథా అవడం పరిపాటిగా మారింది. టీడీపీ చేసిన నిర్వాకం వల్ల ఇబ్బందులు పడుతున్నామని స్థానిక వ్యాపారులు వాపోయారు. ఇందుకు శాశ్వత పరిష్కారం చూపేలా మంత్రి ఉషశ్రీచరణ్ పీఏబీఆర్ నుంచి ఇంటింటికీ తాగునీటి కొళాయి ఏర్పాటుకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ప్రస్తుతం పనులు సైతం జరుగుతున్నాయి.


జన్మభూమి కమిటీలతో దోపిడీ

- 'గడప గడపకూ మన ప్రభుత్వం'లో మాజీ ఎమ్మెల్యే విశ్వ


లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ: టీడీపీ ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీ సభ్యులు పెద్దకొకుంట్ల పంచాయతీలో ప్రజలకు పథకాలు అందించకుండా వారే దిగమింగారని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి విమర్శించారు. గురువారం మండలంలోని చిన్నకొకుంట్ల గ్రామంలో రెండో రోజు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే కేశవ్ స్వగ్రామం కొకుంట్లలో పేదల కడుపులు కొట్టి.. వారికి అందాల్సిన సంక్షేమ ఫలాలు అందించకుండా టీడీపీ నేతలు, జన్మభూమి కమిటీ సభ్యులు స్వాహా చేశారన్నారు. కేశవ్ అనుచరులు సొంత జేబులు నింపుకుంటూ నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగకుండా చేశారన్నారు. కనీసం సొంత పంచాయతీ కొకుంట్లలో రోడ్లు, డ్రైనేజీలు వేయించలేని అసమర్థుడు ఎమ్మెల్యే కేశవ్ అని ధ్వజమెత్తారు. కొత్తగా పింఛన్, రేషన్‌కార్డు, పక్కా ఇల్లు మంజూరు కావాలన్నా జన్మభూమి కమిటీ సభ్యుల సిఫారసు కావాల్సిన దుస్థితి ఉండేదన్నారు. ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ హయాంలో అర్హతే ప్రమాణికంగా రూపాయి లంచం ఇవ్వకుండా లబ్ధిదారుల ఖాతాలకే డబ్బులు జమవుతున్నాయన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్నారు. పెద్ద కొకుంట్లలో గతంలో పేదల ఇంటి స్థలాల కోసం కేటాయించిన స్థలం ఇళ్లు నిర్మించుకోవడానికి ఏమాత్రం అనుకులంగా లేదని, ఇందుకోసం ప్రత్యామ్నాయంగా మరో స్థలాన్ని కేటాయించాలని కలెక్టర్‌ను కోరుతామన్నారు. కొకుంట్ల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు వసంతమ్మ, మల్లికేసు, చలమారెడ్డి, మోపిడి ఎర్రిస్వామి, శ్రీకాంత్, చిన్న ఎర్రిస్వామి, రామాంజనేయులు, రాము, ఎంపీపీ చంద్రమ్మ, జెడ్పీటీసీ పార్వతమ్మ, మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ సుశీలమ్మ, సర్పంచ్ లలితమ్మ, పార్టీ రాష్ట్ర నాయకులు అశోక్, తేజోనాథ్, మాజీ ఎంపీపీ ఏసీ ఎర్రిస్వామి, జెడ్పీ మాజీ సభ్యుడు తిప్పయ్య, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గోవిందు, మూలగిరిపల్లి ఓబన్న పాల్గొన్నారు.

వరద ముంపులోనూ సేవలు



రాయదుర్గంటౌన్: 2022 అక్టోబర్‌లో భారీ వర్షాలతో రాయదుర్గం పట్టణంలోని పలు కాలనీలు జలమయ్యాయి. దాదాపు 14 సెంటీమీటర్ల వర్షంతో కాలనీలు చెరువులను తలిపించాయి. ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దాదాపు 24 గంటల తరువాత ముంపునీటి ఉధృతి తగ్గింది. అలాంటి పరిస్థితుల్లో 7వ సచివాలయం పరిధిలోని కొలిమివీధి, రామస్వామివీధుల్లో వలంటీర్లు కొలిమి ఇర్ఫాన్, మొహమ్మద్ ఇర్ఫాన్, ముస్తాక్, దివాకర్‌రెడ్డి, స్వాతి, సోని, అనూష ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలతో కలసి ముంపు బాధిత ప్రజలకు పలు సేవలందించారు. ప్రభుత్వంతో పాటు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అందజేసిన ఆర్థికసాయం, సరుకులు, స్వచ్ఛంద సంస్థలిచ్చిన సరుకులు, భోజనాలు వరద నీటిలోనే వెళ్లి బాధితులకు అందజేసి శభాష్ అనిపించుకున్నారు.


వరద ముంపులో భోజనం అందజేస్తున్న వలంటీర్లు కొలిమి ఇర్ఫాన్, మొహమ్మద్ ఇర్ఫాన్, ముస్తాక్ (ఫైల్)

కుటుంబ సభ్యుల్లా సేవలు



గత ఏడాది అక్టోబర్‌లో భారీ వర్షంతో వరద నీరు వచ్చి ఇళ్లలో మనిషి ఎత్తు చేరింది. నేను ఉన్న ప్రాంతంలో వరదతాకిడి అధికఉంది. ఏం చేయాలో తోచని స్థితిలో ఉన్న మాలాంటి వారికి వలంటీర్లు దేవుళ్లుగా సేవలందించారు. దాతలిచ్చిన సరుకులతోపాటు భోజన ప్యాకెట్లను మూడు పూటలా ఇచ్చి ఆదుకున్నారు. ప్రభుత్వం నుంచి ఆర్థికసాయం, సరుకులు అందేటట్టు కృషి చేసిన మా వలంటీరు ఇర్ఫాన్ సేవలు మరువలేం. – దుగ్గమ్మ, కొలిమివీధి, రాయదుర్గం

పండ్ల మొక్కల పెంపకంతో ఆర్థికాభివృద్ధి

కూడేరు: పండ్ల మొక్కల పెంపకంతోనే ఆర్థికాభివృద్ధి సాధ్యమని, ఉపాధి పథకం ద్వారా అర్హులందరికీ పండ్ల మొక్కల పెంపకాన్ని వర్తింపజేసి టార్గెట్ పూర్తి చేయాలని బుక్కరాయసముద్రం క్లస్టర్ ఏపీడీ అనురాధ ఆదేశించారు. గురువారం ఆమె మండలంలోని జల్లిపల్లి, కొర్రకోడులో ఉపాధి పథకం కింద చేపడుతున్న పనులను పరిశీలించి, పనుల కల్పన, బిల్లుల మంజూరుపై కూలీలతో ఆరా తీశారు.అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి, హౌసింగ్ సిబ్బందితో సమావేశమయ్యారు. కూలీల సంఖ్యను పెంచాలని సూచించారు. 200 ఎకరాల్లో పండ్ల మొక్కల పెంపకాన్ని చేపట్టేలా టార్గెట్ ఇస్తే 140 ఎకరాలకే రైతులను ఎంపిక చేస్తే ఎలా? అని ప్రశ్నించారు. ఇళ్ల నిర్మాణాల్లో 90 రోజుల పని దినాల కింద అందించే రూ.23,500ను నిర్మాణ దశను బట్టి వెంటనే మంజూరు చేసి నిర్మాణాలు వేగవంతం అయ్యేలా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీడీ అసిస్టెంట్ రవి కుమార్, హౌసింగ్ ఏఈ శేఖర్, ఏపీఓ తులసీ ప్రసాద్, ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఓటరు జాబితాపై అభ్యంతరాలు తెలపండి

కళ్యాణదుర్గం: ఓటరు జాబితాపై అభ్యంతరాలుంటే వెంటనే తెలపాలని ఎన్నికల అధికారులు సూచించారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో గురువారం అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ కార్యాలయ ఇన్‌చార్జ్ ఏఓ సూర్య ప్రతాప్, ఎన్నికల డీటీ వెంకటేశులు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు మాట్లాడారు. కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గంలో జూలై 21 నుంచి ఆగస్టు 21 వరకూ బూత్ లెవల్ అధికారులతో డోర్ టు డోర్ వెరిఫికేషన్ నిర్వహిస్తామన్నారు. ఇందులో మార్పులు, చేర్పులు, తొలగింపులు వంటి వాటిపై పూర్తిగా పరిశీలిస్తారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గోపారం శ్రీనివాసులు, అర్చన, టీడీపీ నాయకుడు దొడగట్ట నారాయణ, సీపీఐ గోపాల్, బీజేపీ ముప్పూరి దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నియోజకవర్గంలోని బీఎల్వోలతో ఓటరు జాబితా సవరణలపై సమావేశం నిర్వహించారు.

ఉరవకొండ: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక ఓటరు నమోదుతో పాటు ఇంటింటి సర్వే కార్యక్రమంపై రాజకీయ పార్టీలతో తహసీల్దార్ ఈరమ్మ, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ మునీంద్ర, సీనియర్ అసిస్టెంట్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ జూలై 21 నుంచి ఆగస్టు 21 వరకూ ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, రాజకీయ నాయకులు పోలింగ్ కేంద్రాల వద్ద బీఎల్‌ఓలకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు బసవరాజు, కాంగ్రెస్ నాయకులు సోనియా శీనా, అబ్బాస్, టీడీపీ, బీఎస్పీ, ఎంఐఎం, లోక్‌సత్తా నాయకులు హాజరయ్యారు.

రాయదుర్గం రూరల్: తప్పులు లేని ఓటరు జాబితా సిద్ధం చేయడానికి జూలై 21 నుంచి ఆగస్టు 21వ తేదీ వరకు బీఎల్‌ఓల చేత ఇంటింటా సర్వే చేయిస్తున్నట్లు ఆన్‌సెట్ సీఈఓ, హౌసింగ్ పీడీ, నియోజకవర్గ ఎన్నికల అధికారి కేశవనాయుడు తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయ సమావేశభవనంలో గురువారం నిర్వహించిన అఖిల పక్ష పార్టీ నాయకుల సమావేశంలో ఆయన పలు సూచనలు, సలహాలిచ్చారు.కార్యక్రమంలో రాయదుర్గం , కణేకల్లు తహసీల్దార్లు మారుతి, రజాక్‌వలి, ఐదు మండలాల డీటీలు , ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ సుజాత, మున్సిపల్ టీపీఓ మారుతి ప్రసాద్, అఖిల పక్ష పార్టీల నాయకులు హాజరయ్యారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

బ్రహ్మసముద్రం: మండలంలోని గొంచిరెడ్డిపల్లి, పిల్లలపల్లి, ముప్పలకుంట గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను కళ్యాణదుర్గం ప్రాజెక్టు సీడీపీఓ లక్ష్మీప్రసన్న గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రాల్లోని రికార్డులను ఆమె పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ నాడు- నేడు అభివృద్ధి పనుల్లో భాగంగా పిల్లలపల్లి అంగన్‌వాడీ కేంద్రానికి రూ.5 లక్షలు మంజూరైందన్నారు. ముప్పలకుంటలో నిర్మిస్తున్న మినీ అంగన్ వాడీ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలతో మాట్లాడుతూ సమయపాలన పాటించాలని సూచించారు.

జగనన్న లేఅవుట్‌లో నీటి సౌకర్యం

కంబదూరు: మండల కేంద్రంలోని జగనన్న లేఅవుట్‌లో లబ్ధిదారుల సౌకర్యార్థం గురువారం తాగునీటి బోరు వేయించారు. బోరును జానపద, సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబు రెడ్డి, సర్పంచ్ పద్మావతమ్మ, రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి నీలి శంకరప్ప, సచివాలయాల మండల కన్వీనర్ సాకే గంగాధర్ ప్రారంభించారు.ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ విజయ్ భాస్కర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రకాష్, వెల్ఫేర్ అసిస్టెంట్ శివలింగప్ప, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

నేడు 'గడప గడకూ మన ప్రభుత్వం'

గుమ్మఘట్ట: మండలంలోని ఆర్.కొత్తపల్లిలో శుక్రవారం ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ నరసింహమూర్తి గురువారం తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు హాజరు కావాలన్నారు.

బెళుగుప్ప: మండలంలోని అంకంపల్లిలో శుక్రవారం ఉదయం 8.30 గంటలకు మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రామచంద్ర, సర్పంచ్ రుద్రానంద, ఎంపీటీసీ ప్రభావతి గురువారం తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు హాజరు కావాలన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

బొమ్మనహాళ్: రైతులకు నకిలీ ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు విక్రయిస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయాధికారి సాయికుమార్ హెచ్చరించారు. గురువారం ఉద్దేహాళ్ రైతు భరోసా కేంద్రంలో మండలంలోని ఎరువుల దుకాణాల డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఏఓ మాట్లాడుతూ ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు రైతులకు నాణ్యమైనవి విక్రయించాలన్నారు. సరిహద్దులో అనుమతులు లేకుండా, బిల్లులు లేకుండా ఎరువులను, విత్తనాలను రవాణా చేస్తే చట్టపరమైన చర్యలకు బాధ్యులవుతారని హెచ్చరించారు. రిజిస్టర్లు, ఈ-పాస్ మిషన్ అప్డేట్ చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓ గోపాల్, రైతు భరోసా సిబ్బంది, డీలర్లు పాల్గొన్నారు.

'నాడు-నేడు' పనులు వేగవంతం చేయండి

కణేకల్లు: పాఠశాలల్లో చేపట్టిన 'నాడు-నేడు' పనులను వేగవంతం చేయాలని ఎంఈఓలు లక్ష్మణ, భవానీశంకర్ ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం 'నాడు-నేడు' పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంఈఓలు మాట్లాడుతూ గడువులోపు పనులు పూర్తి చేయాలన్నారు. విద్యార్థులు డ్రాప్ అవుట్ కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరైనాడ్రాప్ అవుట్ అయి ఉంటే వివరాలు మా దృష్టికి తీసుకోరావాలన్నారు. పాఠశాలలో మౌలిక వసతుల సమస్యలుంటే చెప్పాలన్నారు. అనంతరం జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీ గురించి అడిగి తెలుసుకున్నారు.

సమన్వయంతో పనిచేయండి


జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి బొకే అందజేస్తున్న విప్ కాపు దంపతులు

రాయదుర్గం: వచ్చే ఆరు నెలలు అత్యంత కీలకమైనవని, గ్రామ స్థాయి నుంచి బూత్ లెవెల్ వరకూ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా శ్రేణులంతా సమన్వయంతో కలసికట్టుగా ముందుకు నడవాలని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డికి సూచించారు. గురువారం చిత్తూరు జిల్లా పర్యటనలో ఉన్న మంత్రిని సతీమణి, జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ చైర్‌పర్సన్ కాపు భారతి, కుమారుడు కాపు ప్రవీణ్‌రెడ్డితో కలసి విప్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అంజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి తో చర్చించిన పలు విషయాలను విప్ కాపు ‘సాక్షి’ కి తెలిపారు. జనం హృదంలో జగన్ మాత్రమే ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో 175 కు 175 నియోజకవర్గాల్లో వైఎస్సార్ సీపీ గెలవడమే మన లక్ష్యమని మంత్రి గుర్తుచేశారన్నారు. రాయదుర్గంలోనూ భారీ మెజార్టీ సాధించేలా నాయకులంతా కలసికట్టుగా పనిచేయాలని సూచించారన్నారు. పార్టీ కార్యాకలాపాలకు వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని మంత్రి వర్యులు హెచ్చరించినట్టు విప్ తెలిపారు. టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు అధికారం కోసం ప్రజలను నమ్మించి ఏ రకంగా గొంతు కోశాడనే విషయాన్ని గుర్తుచేసే బాధ్యత ప్రతి నాయకుడు, కార్యకర్తపై ఉందన్నారు.

సంక్షిప్త సమాచారం

ఇంటింటికీ నీరందించడమే లక్ష్యం

కళ్యాణదుర్గం రూరల్: మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో ఇంటింటికీ కొళాయి ఏర్పాటు చేసి నీరందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీర్ తిరుపాల్ నాయక్ అన్నారు. గురువారం స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు వెంకటేశులు ఆధ్వర్యంలో జల జీవన్ పథకం ద్వారా పంచాయతీలోని ప్రతి ఇంటికీ తాగునీటి సౌకర్యం కల్పించడానికి సర్వే చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వీవర్స్ ఫెడరేషన్‌లో ఇద్దరికి చోటు

ఉరవకొండ: రాష్ట్రంలోని చేనేతల అభ్యున్నతికి చేనేత వృత్తి పరిరక్షణ, సామాజిక వర్గాల ఐక్యతకు ఆవిర్భావించిన ఆల్‌ఇండియా వీవర్స్ ఫెడరేషన్‌ను ఈనెల 20న విజయవాడలోప్రారంభించారు. ఫెడరేషన్‌లో వైఎస్సార్‌సీపీ పట్టణ నాయకుడే చెంగల మహేశ్వరను రాష్ట్ర కార్యదర్శిగా, చౌడేశ్వరి కాలనీకి చెందిన చేనేత నాయకుడు చందా రామును రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమించారు. వారు మాట్లాడుతూ జిల్లాలో చేనేత కార్మికుల పరిరక్షణకు పోరాడతామన్నారు.

ఇసుక నిల్వల సీజ్

కణేకల్లు: మండలంలోని రచ్చుమర్రి గ్రామంలో వేదవతి హగిరి వద్ద నిల్వ ఉంచిన ఇసుకను సీజ్ చేసినట్లు అనంతపురం మైనింగ్ డిపార్ట్‌మెంట్ ఏడీ విజయలక్ష్మి గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇసుక నిల్వలున్నట్లు తమకు అందిన సమాచారం మేరకు సిబ్బందితో వెళ్లి పరిశీలించామన్నారు. నిల్వ ఉంచిన ఇసుకను సీజ్ చేశామన్నారు.

యాసిడ్ రవాణాపై నిఘా

కళ్యాణదుర్గం: పట్టణంలోని బంగారు దుకాణాలకు యాసిడ్‌లను సరఫరా చేసే వ్యక్తులపై పోలీసులు నిఘా ఉంచారు. ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం డీఎస్పీ బి.శ్రీనివాసులు సూచనలతో సీఐ తేజమూర్తి పట్టణంలోని బంగారు దుకాణాలకు యాసిడ్‌ను సరఫరా చేసే విక్రయదారుల గురించి గురువారం ఆరా తీశారు. యాసిడ్ విక్రయించే వారికి, సరఫరా చేసే వారికి కలెక్టర్ అనుమతి తప్పనిసరిగా ఉండాలని సీఐ సూచించారు. అక్రమంగా యాసిడ్‌ను రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే వినియోగదారుల పూర్తి వివరా తీసుకోవాలని సరఫరాదారులకు సూచించారు.

ఎంఈఓకు సన్మానం

కణేకల్లు: కణేకల్లులో ఎంఈఓగా పని చేస్తూ బదిలీపై వెళ్లిన వెంకటేశ్‌బాబును కొత్తగా వచ్చిన ఎంఈఓలు లక్ష్మణ, భవానీశంకర్, హెచ్‌ఎంలు ఘనంగా సన్మానించారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం సన్మానసభ నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఈఓలు, హెచ్‌ఎంలు, ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు టి.శేషారెడ్డి, సంఘం నాయకులు శివారెడ్డి, మల్లెల మోసెస్, గోపాల్‌రెడ్డి, వెంకటేశులు, జయరామిరెడి సత్కరించారు.

రాయదుర్గంటౌన్: జెడ్పీ బాలికోన్నత పాఠశాల హెచ్‌ఎంగా పనిచేస్తూ పదోన్నతిపై ఎంఈఓగా ఉరవకొండకు బదిలీ అయిన రమాదేవిని ఘనంగా సత్కరించారు. పట్టణంలోని జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో గురువారం ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుత హెచ్‌ఎం జయప్రద, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తో జనరంజక పాలన


రాయదుర్గంటౌన్: సర్టిఫికెట్ పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి


ఉరవకొండ: సచివాలయం-4 పరిధిలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న జగనన్న సురక్ష లబ్ధిదారులు


వజ్రకరూరు: సర్టిఫికెట్ అందుకున్న లబ్ధిదారులతో జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి

రాయదుర్గంటౌన్: ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలన అందజేస్తున్నట్లు వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వలిబాషా అన్నారు. గురువారం పట్టణంలోని 3వ సచివాలయం(5వ వార్డు), 4వ సచివాలయం(6,9 వార్డులు) పరిధిలో 'జగనన్న సురక్ష' శిబిరాలు నిర్వహించారు. 3వ సచివాలయం పరిధిలోని దండుమారెమ్మగుడి వద్ద జరిగిన శిబిరంలో కౌన్సిలర్, వైస్ చైర్మన్ అర్హులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. అలాగే 4వ సచివాలయం పరిధిలోని 6,9 వార్డులకు చౌడమ్మ గుడి వద్ద జరిగిన శిబిరంలో కౌన్సిలర్లు తట్టే మంజునాథ, అరవ రేఖతో కలిసి వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి ధ్రువీకరణపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గోవిందరాజులు, శ్రీనివాసరెడ్డి, వార్డు ఇన్‌చార్జ్‌లు శివప్ప, బషీర్ అహ్మద్, ఇన్‌చార్జ్ కమిషనర్, డీఈ సురేష్, మేనేజర్ ప్రసాద్, టీపీవో మారుతీప్రసాద్, కిశోర్, ఈశ్వర్, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: మండలంలోని దర్గాహొన్నూరు సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ షకీలాబేగం, జెడ్పీటీసీ నీలవేణి, సర్పంచ్ శంకుతలమ్మ, ఎంపీటీసీ రామకృష్ణ, వైస్ ఎంపీపీలు నాగరత్నమ్మ, రమేష్, కోఆప్షన్‌మెంబరు మాబుసాబ్, ఏఓ సాయికుమార్, ఈఓపీఆర్‌డీ విజయమ్మ, నాయకులు వన్నల్లి రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: మండలంలోని తాళ్లకెర, బీటీపీ గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పీఎస్ మహేష్, సర్పంచ్ జయమ్మ, ఎంపీడీఓ నరసింహమూర్తి, ఈఓఆర్డీ సురేశ్‌బాబు, టీడీ రఘు, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, ఎంపీటీసీ పద్మావతి, రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు నాగిరెడ్డి, సచివాలయాల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని హులికల్లు, కొత్తూరులో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ సాలమాన్, సర్పంచు నాగమణి, జేసీఎస్ కన్వీనర్ ఆంజినేయులు, ఈఓఆర్డీ బాలాజీ, ఏపీఓ ఓబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంబదూరు: మండల వ్యాప్తంగా 12 గ్రామ పంచాయతీల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ నయాజ్ అహ్మద్, ఎంపీడీఓ సుధాకర్ రాజు, జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, ఎంపీపీ తిమ్మరాజమ్మ, సర్పంచులు బాపూజీ, లక్ష్మీదేవమ్మ, వైఎస్సార్ సీపీ బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: మండలంలోని పడమటి కోడిపల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ కంబం చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్ మమ, ఎంపీడీఓ దాసా నాయక్ , తహసీల్దార్ బాలకిషన్ , వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బసవరాజు, ఎంపీటీసీ నరసింహులు పాల్గొన్నారు.

శెట్టూరు: మండలంలోని ములకలేడులో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ మంజునాథ, పార్టీ మండల కన్వీనర్ శివన్న యాదవ్, మాజీ కన్వీనర్ సోమనాథరెడ్డి, ఎంపీడీఓ మైథిలీ, ఈఓఆర్డీ రఘురామరావ్, సర్పంచ్ నాగరాజు, కోఆప్షన్ మెంబర్ మన్సూర్ పాల్గొన్నారు.

ఉరవకొండ: పట్టణంలోని సచివాలయం-4 లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ చంద్రమ్మ, జెడ్పీటీసీ పార్వతమ్మ, సర్పంచ్ లలితమ్మ, పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

కూడేరు:మండలంలోని పి.నారాయణపురంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ హనుమంతరెడ్డి, ఎంపీపీ నారాయణరెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ చౌదరి, తహసీల్దార్ శేషా రెడ్డి, సూపరింటెండెంట్ నాగభూషణరెడ్డి, పంచాయతీ కార్యదర్శి హరి పాల్గొన్నారు.

బెళుగుప్ప: మండలంలోని శ్రీరంగాపురం, తగ్గుపర్తి గ్రామాల్లో సర్పంచ్‌లు సాహితిరెడ్డి, రామిరెడ్డి, మౌనిక అధ్యక్షతన తహసీల్దార్ ఓబుళేసు, ఎంపీడీఓ రామచంద్ర ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. వైస్ ఎంపీపీ పుష్పావతి, ఎంపీటీసీ వరలక్ష్మి, బెళుగుప్ప సహకార సంఘ అధ్యక్షుడు శివలింగప్ప, డిప్యూటీ తహసీల్దార్ హుస్సేన్ పీరా, హౌసింగ్ ఏఈ శివారెడ్డి, వైకేపీ ఏపీఎం అంజనేయులు పాల్గొన్నారు.

వజ్రకరూరు: మండలంలోని వెంకటాంపల్లి గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ టి.రాజశేఖర్‌రెడ్డి, ఎంపీపీ రమావత్ దేవి, సర్పంచులు కమలారెడ్డి, తిరుపాల్‌యాదవ్, కొర్రా శివాజీ నాయక్, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు ముస్టురురెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిదంబరి, తహసీల్దార్ అనిల్‌కుమార్, ఎంపీడీఓ విజయలలిత తదితరులు పాల్గొన్నారు. అనంతరం అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ విలేకరులతో మాట్లాడారు. ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందిస్తున్న వలంటీర్లపై ప్రతిపక్ష నాయకులు విషం చిమ్ముతూ అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.